

హుస్నాబాద్ టౌన్ : 15వ వార్డులో మహిళలతో కలిసి చెత్తాచెదారాన్ని తొలిగిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న




చేర్యాల : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా రోడ్డు ఊడ్చుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ స్వరూపారాణి తదితరులు



మద్దూరు : గాగిళ్లాపూర్‌లో శ్రమదానం చేస్తున్న బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సంతోష్‌కుమార్ తదితరులు

# పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

## మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న

హుస్నాబాద్ టౌన్, అక్టోబర్ 1 : ప్రతిఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, అందుకోసం రోజూ గంట సేపు శ్రమదానం చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజితావెంకన్న ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఇరువై వార్డుల్లో ఆదివారం నిర్వహించిన శ్రమదానంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 15వ వార్డులో కలుపు మొక్కలు తొలిగించి, రహదారులను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ప్రజలు పెద్ద సంఖ్యలో శ్రమదానంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. మన పట్టణాన్ని మనమే శుభ్రంగా ఉంచుకునేందుకు ప్రజలు ముందుకు రావాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో వైస్ చైర్‌పర్సన్ అనిత, కమిషనర్ రాజశేఖర్, కౌన్సిలర్లు నళినీదేవి, రమాదేవి, భాగ్యారెడ్డి, శ్రీనివాస్, రత్నమాల, రమేశ్, శ్రీనివాస్, రాజు, కల్పన, రాజు, శ్రీనివాస్, హరీశ్, సుప్రజ, వార్డు అధికారులు, మెప్మా ఆర్పీలు, మహిళా సంఘాలకు చెందిన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**స్వచ్ఛ తెలంగాణే సీఎం కేసీఆర్ లక్ష్యం..**

చేర్యాల, అక్టోబర్ 1 : స్వచ్ఛ తెలంగాణే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ముందుకు సాగుతున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణి, చిట్యాల సర్పంచ్ ఎర్రబెల్లి రామ్మోహన్‌రావు అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలోని 12 వార్డులతోపాటు మండలంలోని చిట్యాల తదితర గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బందితో కలిసి గంటపాటు కలుపు మొక్కలు తొలిగించి డ్రైనేజీలను శుభ్రం చేశారు. అనంతరం స్వచ్ఛతా హీ సేవా ప్రతిజ్ఞ చేశారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, కౌన్సిలర్లు ఆడెపు నరేందర్, యాట కనకవ్వ, తుమ్మలపల్లి లీల, పచ్చిమడ్ల సతీశ్‌గౌడ్, కమిషనర్ రాజేంద్రకుమార్, మేనేజర్ ప్రభాకర్, ఎంపీటీసీ మిట్టపల్లి సులోచనాశ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ లత, కార్యదర్శి సంతోష్ పాల్గొన్నారు.

**స్వచ్ఛతే ప్రభుత్వ లక్ష్యం..**

మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్ 1 : స్వచ్ఛ తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని బీఆర్‌ఎస్ మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోష్‌కుమార్ అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మద్దూరు మండలం గాగిళ్లాపూర్‌లో సర్పంచ్ బొల్లు కృష్ణవేణీచంద్రమౌళి, గ్రామస్తులతో కలిసి ప్రాథమికోన్నత పాఠశాలలో సంతోష్‌కుమార్ శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను ప్రగతిపథంలో తీసుకెళ్లాలనే సదుద్దేశంతో ప్రభుత్వం పల్లెప్రగతి కార్యక్రమాన్ని రూపొందించిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రతిరోజూ చేపడుతున్న పారిశుధ్య పనులతో గ్రామాలు పరిశుభ్రంగా మారుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ చంద్రకళ, సీఏలు యామ ఆంజనేయులు, బాలమణి, బీఆర్‌ఎస్ యూత్ నాయకుడు నారదాసు అశోక్, యూత్ సభ్యులు పాల్గొన్నారు. మరోవైపు మద్దూరు, రేబర్తి గ్రామాల్లో శ్రమదానం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కంఠారెడ్డి జనార్దన్‌రెడ్డి, ఎంపీటీసీ కనకమ్మానాగయ్య, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, మాధవ్‌జాదవ్ పాల్గొన్నారు.

**వీధులను శుభ్రం చేసిన నాయకులు..**

కొమురవెల్లి, అక్టోబర్ 1 : మండలవ్యాప్తంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొని వీధులను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో రోగాలు దరిచేరవన్నారు. ఆయా కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

**గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దుతాం..**

అక్కన్నపేట, అక్టోబర్ 1 : గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దుతామని ఎంపీపీ లక్ష్మీబీలూనాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కొప్పుల సత్యపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు, అక్కన్నపేట ఎంపీటీసీ పెసరు సాంబరాజు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ, పంచాయతీ కార్యదర్శులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**కోహెడలో స్వచ్ఛతా కార్యక్రమం..**

కోహెడ, అక్టోబర్ 1 : మండల కేంద్రంలోని ఎంఈవో ఆఫీస్, పార్కు పరిసర ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శి దేవేందర్, అంగన్‌వాడీ టీచర్లు, మహిళా సంఘాల ప్రతినిధులు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ముళ్ల చెట్లు, చెతాచెదారాన్ని తొలిగించారు.




కొమురవెల్లిలో చెత్త సేకరిస్తున్న పంచాయతీ కార్యదర్శి లోకేశ్ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు



అక్కన్నపేట : ఎంపీడీవో కార్యాలయం వద్ద స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ తదితరులు

## మద్దూరు ఎంపీడీవోకు ప్రథమ బహుమతి

మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్ 1 : హైదరాబాద్ గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో నిర్వహించిన 6వ రాష్ట్ర స్థాయి మాస్టర్ గేమ్స్‌లో ఆదివారం మద్దూరు ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్ ప్రథమ బహుమతి అందుకున్నారు. 50 ఏండ్ల విభాగంలో నిర్వహించిన అథ్లెటిక్(ట్రాక్ అండ్ ఫీల్డ్) పోటీల్లో భాగంగా 200 మీటర్ల పరుగు పందెంలో ఆయన ప్రథమ స్థాయిలో నిలిచాడు. గతంలో కూడా శ్రీనివాస్ మాస్టర్ గేమ్స్‌లో జాతీయ స్థాయిలో రాణించడం విశేషం. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్‌ను ఎంపీపీ కృష్ణారెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.



ప్రథమ బహుమతి అందుకుంటున్న ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్

## పోస్టర్ ఆవిష్కరణ

కొమురవెల్లి, అక్టోబర్ 1 : నిర్మల్‌లో జరుగుతున్న గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ 3వ మహాసభకు గౌడ కులస్తులంతా హాజరుకావాలని సమితి జిల్లా అధ్యక్షుడు పచ్చిమడ్ల స్వామిగౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం కొమురవెల్లి మండలం రసూలాబాద్ ఎల్లమ్మ ఆలయంలో మోకు దెబ్బ ఆధ్వర్యంలో గౌడ జన హక్కుల పోరాట సమితి వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

హుస్నాబాద్ టౌన్, అక్టోబర్ 1 : పట్టణంలోని ఐదో వార్డుకు చెందిన బొల్లి గణేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న హనుమాన్‌నగర్‌కు చెందిన మిత్ర బృందం సభ్యులు ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10,500 ఆర్థిక సాయం అందజేశారు. ఆర్థిక సాయం చేసినవారిలో బొలిశెట్టి సమ్మయ్య, కందుకూరి సాయి, అరకాల రాజు, కూరెళ్ల శ్రీనివాస్, రాకేశ్, రాజు, రాజిరెడ్డి, మహేశ్, సురేశ్, భాస్కర్, నాగరాజు, సతీశ్, రాంప్రసాద్, సంపత్, సాగర్ ఉన్నారు.



గణేశ్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న మిత్ర బృందం సభ్యులు

# ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా సీఎం కేసీఆర్ పాలన



మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ శ్రీధర్

చేర్యాల, అక్టోబర్ 1 : తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా సీఎం కేసీఆర్ పాలన కొనసాగిస్తున్నారని జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్, మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్ అన్నారు. చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు ఆదివారం 21వ రోజుకు చేరుకున్నాయి. చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాల ప్రింట్ మీడియా విలేకరులు దీక్షలో పాల్గొన్నారు. ఈ దీక్షలకు శ్రీధర్ సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేర్యాల ప్రాంత ప్రజలు కోరుకుంటున్న విధంగా ప్రభుత్వం రెవెన్యూ డివిజన్‌ను తప్పక ఏర్పాటు చేస్తున్నదన్నారు. ఇందుకు కోసం మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కృషి చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో ఇప్పటికే నూతనంగా గ్రామ పంచాయతీలు, మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాలు ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ రామగల్ల పరమేశ్వర్, కో-చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు తడ్క లింగమూర్తి, సురేశ్‌గౌడ్, తాజొద్దీన్ పాల్గొన్నారు.

# గిరిజనుల మధ్య లొల్లి

## నిలిచిపోయిన పంచాయతీ భవన శంకుస్థాపన పనులు

అక్కన్నపేట, అక్టోబర్ 1 : మా తండాలో అంటే మా తండాలో గ్రామ పంచాయతీ భవనం నిర్మించాలని రెండు గిరిజన తండాల మధ్య లొల్లి జరిగింది. దీంతో కేశనాయక్ తండా గ్రామ పంచాయతీ భవన శంకుస్థాపన పనులు నిలిచిపోయాయి. స్థానికుల వివరాల ప్రకారం.. మండలంలోని కేశనాయక్ తండా పరిధిలోని కేశనాయక్ తండా, లచ్చతండా, గొల్లపల్లి, చెర్వుముందు తండాలు ఉన్నాయి. అయితే, ఇటీవల కేశనాయక్ తండాకు నూతన గ్రామ పంచాయతీ భవనం మంజూరైంది. అక్కన్నపేట ఊరచెరువు మత్తడి సమీపంలోని కేశనాయక్‌తండా శివారు ప్రభుత్వ భూమిలో జీపీ భవనం నిర్మించేందుకు ఆదివారం శంకుస్థాపన పనులు ఏర్పాట్లు చేశారు. కాగా, విషయం తెలుసుకున్న కేశనాయక్ తండా, లచ్చతండా గిరిజనులు అక్కడికి చేరుకొని టెంట్లు, కుర్చీలను కూల్చివేశారు. తమ కేశనాయక్‌తండాలో మెయిన్ రోడ్డు పక్కన తండాకు చెందిన రవి అనే వ్యక్తి సొంత భూమిలోని నుంచి పది గుంటల స్థలాన్ని గ్రామ పంచాయతీ భవనం కోసం వితరణ చేశారని, ఇందుకు సంబంధించిన చట్టపరంగా భూమిని జీపీకి అప్పగించామన్నారు. కానీ, సర్పంచ్ రవీందర్ గొల్లపల్లి వాసులతో కలిసి గిరిజన తండాల మధ్య గొడవలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఉపసర్పంచ్ భాస్కర్ నాయక్ ఆరోపించారు. ఎస్సై వివేక్ ఘటనాస్థలానికి చేరుకొని గిరిజన తండాల నాయకులతో మాట్లాడి సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సూచించడంతో గొడవ సద్దుమణిగింది.



అక్కన్నపేట : ఘటనాస్థలం వద్ద కేశనాయక్ తండా గిరిజనులు